అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు: 7702866885, 9059324231

ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :73 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ మంగళవారం 16 డిసెంబర్ 2025

# పూర్తి టర్మ్ నేనే సీఎం: సిద్ధరామయ్య

**-ఐదేళ్ల పాటు తానే సీఎంగా కొనసాగుతానని అసెంబ్లీలో స్పష్టం చేసిన సిద్ధరామయ్య**

**-డీకే శివకుమార్‌తో అధికార మార్పిడి ఉందన్న ఊహాగానాలకు తెరదించే ప్రయత్నం**

**-ప్రతిపక్ష నేత అశోక్‌తో వాగ్వాదం సందర్భంగా కీలక వ్యాఖ్యలు-తనకు 140 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేల మద్దతు ఉందని వెల్లడి**

**-బీజేపీ ఎప్పుడూ సొంతంగా అధికారంలోకి రాలేదని విమర్శ**

కర్ణాటక రాజకీయాల్లో ముఖ్యమంత్రి పదవి మార్పుపై జరుగుతున్న ప్రచారానికి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అసెంబ్లీ వేదికగా ముగింపు పలికారు. ప్రజలు తనను ఐదేళ్ల కాలానికి ఎన్నుకున్నారని, పూర్తికాలం తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని మంగళవారం నాడు శాసనసభలో ఆయన తెగేసి చెప్పారు. ఉప ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ సీఎం రేసులో ఉన్న నేపథ్యంలో సిద్ధరామయ్య చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. గతంలో సీఎం పదవి మార్పుపై అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటానని చెప్పిన సిద్ధరామయ్య, ఇప్పుడు అందుకు భిన్నంగా మాట్లాడటం గమనార్హం.మంగళవారం అసెంబ్లీ సమావేశాల్లో డీసీసీ బ్యాంకుల ద్వారా రైతులకు రుణాల పంపిణీలో వివక్ష జరుగుతోందన్న అంశంపై చర్చ జరిగింది. ముఖ్యంగా సిద్ధరామయ్య సన్నిహితుడు కేఎన్ రాజన్న ప్రాతినిధ్యం వహిస్తున్న మధుగిరి, డీకే శివకుమార్ మద్దతుదారుడైన హెచ్‌డీ రంగనాథ్ ప్రాతినిధ్యం వహిస్తున్న కుణిగల్ నియోజకవర్గాల ప్రస్తావన వచ్చింది. ఈ సమయంలో జోక్యం చేసుకున్న ప్రతిపక్ష నేత ఆర్. అశోక్, ఇది కాంగ్రెస్‌లోని అంతర్గత కలహాల ఫలితమేమోనని వ్యాఖ్యానించారు. దీనికి సిద్ధరామయ్య బదులిస్తూ.. అగ్నికి ఆజ్యం పోసే పనులు చేయవద్దని హితవు పలికారు. అయితే, పార్టీలో 'అగ్గి' ఉందని ముఖ్యమంత్రే ఒప్పుకున్నారని అశోక్ ఎద్దేవా చేశారు.తాను కేవలం సామెత మాత్రమే చెప్పానని సిద్ధరామయ్య స్పష్టం చేసినప్పటికీ, బీజేపీ ఎమ్మెల్యేలు ఈ అంశాన్ని వదల్లేదు. కాంగ్రెస్‌లో కొందరు నేతలు సీఎం అయ్యేందుకు ప్రత్యేక పూజలు, యాగాలు చేస్తున్నారని అశోక్ విమర్శించారు. దీనిపై సిద్ధరామయ్య తీవ్రంగా స్పందిస్తూ, తమ ప్రభుత్వానికి ఎలాంటి ఢోకా లేదని, 140 మంది ఎమ్మెల్యేలు తనతోనే ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు ఎన్ని ప్రయత్నాలు చేసినా తమ నేతలు రెచ్చిపోరని అన్నారు. ఈ క్రమంలో అశోక్ సూటిగా.. "మీరు నిజంగా పూర్తికాలం సీఎంగా ఉంటారా?" అని ప్రశ్నించారు. దీనికి సిద్ధరామయ్య బదులిస్తూ, "వినండి.. ప్రజలు మమ్మల్ని ఐదేళ్లపాటు ఆశీర్వదించారు. పూర్తికాలం నేనే ముఖ్యమంత్రిగా ఉంటాను" అని నిక్కచ్చిగా తేల్చిచెప్పారు. హెూంమంత్రి పరమేశ్వర జోక్యం చేసుకుంటూ, ముఖ్యమంత్రే స్వయంగా చెప్పిన తర్వాత దీనిపై చర్చ అనవసరమన్నారు. దీంతో సిద్ధరామయ్య మరింత ఆత్మవిశ్వాసంతో మాట్లాడుతూ, "మా ప్రభుత్వం స్థిరంగా



ఉంది. 2023లో ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించారు, 2028లోనూ మేమే మళ్లీ అధికారంలోకి వస్తాం" అని అన్నారు. బీజేపీపై విమర్శలు ఎక్కుపెడుతూ, "మీరు రెండుసార్లు అధికారంలోకి వచ్చారు. ఎప్పుడైనా సొంత మెజారిటీతో వచ్చారా? 'ఆపరేషన్ లోటస్' ద్వారా దొడ్డిదారిన అధికారంలోకి వచ్చారు తప్ప, ప్రజలు మిమ్మల్ని ఎన్నడూ పూర్తిస్థాయిలో ఆశీర్వదించలేదు" అని విమర్శించారు. అసూయ, అసహనంతోనే బీజేపీ నేతలు గందరగోళం సృష్టిస్తున్నారని, తమ పార్టీలో అధిష్ఠానం నిర్ణయమే అంతిమమని సిద్ధరామయ్య పేర్కొన్నారు.

## పవన్ కల్యాణ్‌ను కలిసిన యూఎస్ కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్

**-విజయవాడ క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశం**

**-ద్వైపాక్షిక సహకారం, అభివృద్ధిపై ఇరుపక్షాల మధ్య చర్చ**

**-సమావేశంలో పాల్గొన్న అమెరికా ఎంబసీ ప్రతినిధులు**





ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో అమెరికా కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. మంగళవారం నాడు విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా ఇరుపక్షాల మధ్య పలు కీలక అంశాలు చర్చకు వచ్చాయి. ముఖ్యంగా వివిధ రంగాల్లో సహకారం, రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ఇరువురు తమ ఆలోచనలను పంచుకున్నారు. పరస్పర సహకారంతో ముందుకు సాగాల్సిన అవసరంపై చర్చించినట్లు సమాచారం. ఈ సమావేశంలో లారా విలియమ్స్‌తో పాటు యూఎస్ ఎంబసీకి చెందిన మెరెడిత్ మెట్జలర్, పబ్లిక్ డిప్లమసీ ఆఫీసర్ అబ్దుల్ రెహ్మాన్ హబీబ్, పొలిటికల్ స్పెషలిస్ట్ శ్రీమాలి కారి, ఎకనమిక్ స్పెషలిస్ట్ శిబా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. రాజకీయ, ఆర్థిక రంగ నిపుణులు ఈ భేటీలో పాల్గొనడం గమనార్హం.



## విజయవాడలో కూల్చివేతలపై సీబీఐ విచారణ జరిపించాలి: జగన్

విజయవాడ నగరంలోని జోజి నగర్ ప్రాంతంలో ఇళ్ల కూల్చివేశారంటూ వైసీపీ అధినేత జగన్ తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనపై తక్షణమే సీబీఐ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. కూల్చివేతలకు గురైన బాధితులను పరామర్శించి, వారికి సంఘీభావం తెలిపారు. సుప్రీంకోర్టులో కేసు విచారణలో ఉండగా, డిసెంబర్ 31 వరకు బాధితులకు ఊరట లభించినప్పటికీ, భారీ పోలీసు బందోబస్తు మధ్య ఇళ్లను కూల్చివేయడం దారుణమని అన్నారు. ఈ సందర్భంగా జగన్ మీడియాతో మాట్లాడుతూ... రూ. 150 కోట్ల విలువైన 2.17 ఎకరాల భూమిని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకే ఈ కుట్ర జరిగిందని ఆరోపించారు. చంద్రబాబు గత ప్రభుత్వ హయాంలోనే నకిలీ పత్రాలు సృష్టించి, 2016లో బ్యాక్ డేట్‌తో ఒక బోగస్ సొసైటీని రిజిస్టర్ చేసి, ఉద్దేశపూర్వకంగా న్యాయపరమైన వివాదాన్ని సృష్టించారని విమర్శించారు. ఈ కూల్చివేతల వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేశ్, స్థానిక ఎంపీ, జనసేన కార్పొరేటర్ హస్తం ఉందని ఆయన ఆరోపించారు. గత 25 ఏళ్లుగా చట్టబద్ధంగా నివసిస్తున్న 42 కుటుంబాలకు చెందిన ఇళ్లను కూల్చివేశారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు అన్ని అనుమతులు పొంది, బ్యాంకు రుణాలకు ఈఎంఐలు కూడా చెల్లిస్తున్నారని గుర్తుచేశారు. అసలు ఆ భూమి వారిది కానప్పుడు ప్రభుత్వం ఎలా అనుమతులు ఇచ్చిందని ప్రశ్నించారు. ఇది అధికార దుర్వినియోగానికి పరాకాష్ఠ అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ నేతలు వివాదాస్పద భూములను గుర్తించి, వాటిపై కేసులు సృష్టించి, కబ్జాలు చేస్తున్నారని ఆరోపించారు. బాధిత కుటుంబాలకు పూర్తి న్యాయసహాయం అందిస్తామని జగన్ హామీ ఇచ్చారు. ఈ అక్రమ కూల్చివేతలకు పాల్పడిన ప్రతి ఒక్కరినీ చట్టం ముందు నిలబెడతామన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఈ సమస్యను పరిష్కరించి, బాధితులకు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ ఘటన వెనుక ఉన్న వాస్తవాలు, పెద్దల పాత్ర బయటకు రావాలంటే సీబీఐ విచారణ ఒక్కటే మార్గమని జగన్ స్పష్టం చేశారు.

## నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా,రాహుల్‌కు ఊరట

**-ఈడీ దాఖలు చేసిన చార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకోవడానికి కోర్టు నిరాకరణ**

**-ఏ ఎఫ్ఐఆర్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారని ఈడీని ప్రశ్నించిన న్యాయస్థానం**

**-తదుపరి దర్యాప్తు కొనసాగించేందుకు ఈడీకి అనుమతి**



నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు తాత్కాలిక ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకోవడానికి ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు నిరాకరించింది. ఈ సందర్భంగా దర్యాప్తు తీరుపై న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈడీ అధికారులు ఏ ఎఫ్ఐఆర్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారని కోర్టు ప్రశ్నించింది. కేవలం బీజేపీ నేత సుబ్రమణియన్ స్వామి ఇచ్చిన ప్రైవేట్ ఫిర్యాదు ఆధారంగా నమోదైన కేసులో ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకోలేమని స్పష్టం చేసింది. మేజిస్ట్రేట్ ఇచ్చిన సమన్ల ఆదేశాల మేరకు కాకుండా, ఎఫ్ఐఆర్ ఆధారంగానే కేసు విచారణ జరగాలని పేర్కొంది.అయితే, ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగించడానికి ఈడీకి న్యాయస్థానం అనుమతి ఇచ్చింది. దర్యాప్తును నిలిపివేయలేదని స్పష్టం చేసింది. అదే సమయంలో, ఈ దశలో నిందితులుగా ఉన్న సోనియా, రాహుల్ గాంధీలకు ఎఫ్ఐఆర్ కాపీని పొందే అర్హత లేదని కూడా కోర్టు పేర్కొనడం గమనార్హం. తాజా పరిణామంతో గాంధీ కుటుంబానికి ఈ కేసులో కొంత ఉపశమనం లభించినట్లయింది

## పరకామణిలో యంత్రాలు, ఏఐ వాడండి..

**టీటీడీకి హైకోర్టు కీలక సూచన**

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పరకామణి చోరీ కేసుపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఈరోజు విచారణ జరిగింది. ఈ సందర్భంగా న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. తిరుమల శ్రీవారి హుండీ కానుకల లెక్కింపు కేంద్రమైన పరకామణిలో చోటుచేసుకునే దొంగతనాలను సాధారణమైనవిగా పరిగణించలేమని స్పష్టం చేసింది. ఇది కోట్లాది భక్తుల మనోభావాలకు సంబంధించిన సున్నితమైన విషయమని అభిప్రాయపడింది. పరకామణిలో కానుకల లెక్కింపు ప్రక్రియను వెంటనే ఆధునికీకరించాల్సిన అవసరం ఉందని హైకోర్టు పేర్కొంది. మానవ ప్రమేయాన్ని తగ్గించి, దాని స్థానంలో యంత్రాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి నూతన సాంకేతికతను వినియోగించాలని టీటీడీకి సూచించింది. చోరీలు జరుగుతున్నప్పటికీ ఇంకా పాత పద్ధతులనే అనుసరించడం సరికాదని



వ్యాఖ్యానించింది. అదే సమయంలో, కానుకల లెక్కింపులో సేవాభావంతో పాల్గొనే భక్తులను దొంగల్లా చూస్తూ, దుస్తులు లేకుండా తనిఖీలు చేయడం వంటివి సరికాదని హితవు పలికింది. వారిని అవమానించడం తగదని పేర్కొంది. ఈ పవిత్రమైన ప్రక్రియలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను వినియోగించడానికి వీల్లేదని కూడా స్పష్టం చేసింది. ఈ అంశంపై తగిన సూచనలు, సలహాలతో తమ ముందుకు రావాలని ఇరుపక్షాల న్యాయవాదులను ఆదేశిస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది.

## రాష్ట్రంలో రౌడీయిజం, గంజాయిని ఉక్కుపాదంతో అణిచివేస్తాం

యువతకు ఉద్యోగాలు ఇస్తామన్న హామీని నిలబెట్టుకున్నామని, న్యాయపరమైన అడ్డంకులను అధిగమించి నియామకాలు పూర్తి చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అదే సమయంలో, రాజకీయ ముసుగులో నేరాలు చేసే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులకు ఆయన గట్టిగా సూచించారు. మంగళగిరిలోని ఏపీఎస్పీ పరేడ్ మైదానంలో కొత్తగా ఎంపికైన 5,757 మంది కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు అందజేసిన అనంతరం ఆయన ప్రసంగించారు.నాలుగేళ్లుగా కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం నిరీక్షిస్తున్న యువతకు న్యాయం చేశామన్నారు. "సంబంధిత నోటిఫికేషన్‌పై వేసిన కేసులను పరిష్కరించి, పారదర్శకంగా ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మా ప్రభుత్వానిది. నా హయాంలో ఇప్పటివరకు 23 వేలకు పైగా పోలీసు ఉద్యోగాలు, మెగా డీఎస్సీ ద్వారా 16 వేల టీచర్ ఉద్యోగాలు భర్తీ చేశాం" అని చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్ వివేకానందరెడ్డి హత్య ఉదంతాన్ని గుర్తుచేసుకుంటూ చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. "రాజకీయ ముసుగులో నేరాలు చేసే రాజకీయ రౌడీలు తయారయ్యారు. వివేకా హత్య జరిగిన రోజు, ఆయన గుండెపోటుతో చనిపోయారని మొదట నేను కూడా నమ్మాను. కానీ మధ్యాహ్నానికి అది హత్య అని తెలిసింది. ఘటనా స్థలంలో రక్తపు మరకలు కడిగేశారు. ఈ విషయం స్థానిక సీఐకి తెలిసినా ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వలేదు. ఆ తర్వాత 'నారాసుర రక్తచరిత్ర' అంటూ నా చేతికి కత్తిపెట్టి దుష్ప్రచారం చేశారు. ఆ కుట్రను ప్రజలు నమ్మడం వల్లే 2019 ఎన్నికల్లో ఓటమి పాలయ్యాను. ఆ రోజు నేను మరింత అప్రమత్తంగా ఉండి ఉంటే ఓడిపోయేవాడిని కాదు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పోలీసులు విధి నిర్వహణలో అత్యంత జాగరూకతతో వ్యవహరించాలని చంద్రబాబు హితవు పలికారు. గతంలో ఒక పాస్టర్ ప్రమాదంలో మరణిస్తే, దాన్ని ప్రభుత్వ హత్యగా చిత్రీకరించే ప్రయత్నం జరిగిందని, కానీ సీసీటీవీ ఫుటేజ్ ద్వారా నిజం బయటపడిందని గుర్తుచేశారు. రాష్ట్రంలో రౌడీయిజం, ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయిని ఉక్కుపాదంతో అణిచివేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, హెూంమంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. ఎంపికైన కానిస్టేబుళ్లకు ఈ నెల 22 నుంచి తొమ్మిది నెలల పాటు శిక్షణ ప్రారంభం కానుంది.



# అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం





తాడేపల్లిగూడెం ( అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: దేశ రక్షణ కోసం అమరులైన సైనికుల త్యాగాలు చిరస్మరణీయమని, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. నియోజవర్గంలోని పెంటపాడు మండలం అలంపురం టిబిఆర్ సైనిక్ స్కూల్లో మంగళవారం నిర్వహించిన 54వ విజయ దివాస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమానికి టిబిఆర్ గ్రూప్ సంస్థ చైర్మన్ తన బుద్ధి భోగేశ్వర రావు అధ్యక్షత వహించారు. తొలుత ఎమ్మెల్యే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సైనిక స్మారక చిహ్నానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ పాక్ మధ్య 1971లో జరిగిన యుద్ధంలో భారత్ విజయం సాధించిన రోజులు విజయ్ దివాస్ గా నిర్వహిస్తున్నారు అన్నారు. ప్రతి పౌరుడు దేశ రక్షణకు ముందుండాలని ఆయన ఆకాంక్షించారు. చైర్మన్ భోగేశ్వర రావు మాట్లాడుతూ అమరవీరుల వీర వనితలను, వీరమాతల తో పాటు విజయయులై తిరిగి వచ్చిన సైనికులను సత్కరించుకోవడం ఎంతో గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎన్సిసి 19వ ఆంధ్ర బెటాలియన్ ఏలూరు పి ఐ సిబ్బంది మాజీ సైనిక సంక్షేమ సంఘం నాయకులు హాజరయ్యారు. భారత్ పాక్ యుద్ధంలో సంబంధించిన సంఘటనలను విద్యార్థిని విద్యార్థులు నృత్య రూపంలో ప్రదర్శించి ఆహుతులను ఆకట్టుకున్నారు. స్కూలు కరస్పాండెంట్ పద్మావతి, సీఈవో రవికిరణ్ కూటమి నాయకులు పాల్గొన్నారు. వింగ్స్ సంస్థ ద్వారా పలు సేవా కార్యక్రమాలను నిర్వహించిన మహంతిని చైర్మన్ భోగేశ్వర రావు ఘనంగా సత్కరించారు.

# అమ్మో చలి చంపేస్తుంది....!

అక్షర విజేత మెంటాడ : మండలంలో చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది.
ఉష్ణోగ్రతలు మండలంలోని అన్ని గ్రామాలలోగణనీయంగాపడిపోవడంతో ఎముకలు కొరికే చలితో ప్రజలు వణికిపోతున్నారు. ముఖ్యంగా తెల్లవారుజామున చలిగాలి తీవ్రంగా వీస్తుండడంతో జనజీవనం పూర్తిగా అస్తమస్తమయింది. చలిగాలుల ప్రభావంతో ఉదయం వేళల్లో బయటకు రావాలంటే ప్రజలు భయపడే పరిస్థితి నెలకొంది. రైతులు, కూలీలు, చిరు వ్యాపారస్తుల కూలీలు పనులకు వెళ్లాలంటే చలిని తట్టుకుంటూ వెళ్లాల్సి వస్తుంది. అనేక చోట్ల ప్రజలు చలి నుంచి ఉపశమనం పొందేందుకు ఇళ్ళ ముందు, వీధి మలుపుల్లో చలి మంటలను ఆశ్రయిస్తూ కాలం గడుపుతున్నారు. గ్రామాల్లో తెల్లవారుజామున మంటల వెలుగులతో చలి తీవ్రత స్పష్టంగా కనిపిస్తోంది. చిన్నారులు, మహిళలు, చలి దెబ్బకు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారు, ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులకు జలుబు, దగ్గు, జ్వరం, శ్వాస కోస సంబంధిత సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. చలి తీవ్రత పెరగడంతో ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కేంద్రాల్లో సీజనల్ వ్యాధులతో బాధపడే వారి సంఖ్య పెరుగుతుంది. చలిగాలుల కారణంగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం వేళల్లో చలి ఎక్కువగా ఉండడంతో విద్యార్థులు ఎన్నో వ్యయ ప్రయాసలకు తట్టుకొని బడికి వెళ్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో చాలా



భయంతో పిల్లలను ఇంట్లోనే ఉంచుతున్నారు. మరోవైపు వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం రానున్న కొన్ని రోజులపాటు కూడా చలి తీవ్రత కొనసాగుతుందని అంచనా వేస్తున్నారు. కనిష్ట ఉష్ణోగ్రతలు మరింత పడిపోయే అవకాశం ఉందని ముఖ్యంగా ఉదయం, రాత్రి వేళల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చలి నుంచి రక్షణ కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చలికాలంలో వెచ్చని దుస్తులు ధరించడం, చల్లని గాలికి గురి కాకుండా ఉండడం, వేడి నీటిని



తాగడం, అవసరం లేకుండా తెల్లవారుజామున బయటకు వెళ్లకుండా ఉండడం మంచిదన వైద్యాధికారులు తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్యంతో బాధపడేవారు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మొత్తానికి మెంటాడ మండలంలో చలి తీవ్రత ప్రజల జీవన శైలి పై తీవ్ర ప్రభావం చూపుతోనడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని చలి తీవ్రతను తట్టుకునే విధంగా అప్రమత్తం అవ్వాలన్నారు.

# రియల్ ఎస్టేట్ వ్యాపారి నుంచి గుర్లగెడ్డ ప్రాజెక్టును కాపాడండి

**- జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి బుద్ధరాజు రాంబాబు వెల్లడి**



అక్షర విజేత మెంటాడ: జిల్లాలో రియల్ ఎస్టేట్ దందా పెరిగిందని, ఎక్కడపడితే అక్కడ బంజరు, ప్రభుత్వ భూములు, ప్రాజెక్టుల కింద మిగులు భూములు పై రియల్ ఎస్టేట్ వ్యాపారులు కన్ను పడిందని జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి బుద్ధరాజు రాంబాబు పేర్కొన్నారు.మంగళవారం గుర్లగెడ్డ మినీ రిజర్వాయర్ ఎర్త్ బండ మెయిన్ కట్టు కింద మిగులు నీరు పోయేందుకు సర్ఫస్ వీల్ కింద సుమారు 20 ఎకరాల భూమిని ఆక్రమించి మట్టి ని తరలించి వెంచర్లు ఏర్పాటు చేసి ప్లాట్ల్ లు వేయడం జరుగుతుందని, ఆక్రమణకు గురైన భూమిని పరిశీలించి నిరసన వ్యక్తం చేశారు. గత 14 రోజులుగా జరుగుతున్న భూ కామాంధుడు మట్టి తవ్వకాలను, ఎడమ కాలువ కప్పి వేసినా ఇటు ఇరిగేషన్ అధికారులు, రెవెన్యూ అధికారులు పట్టించుకునే పరిస్థితి లేకపోవడం విచారకరమని ఆయన విమర్శించారు. 27 ఏళ్లుగా నిర్మాణం కొనసాగుతున్న గుర్ల గెడ్డ మినీ రిజర్వాయర్ ను గత పాలకులు, ప్రస్తుత పాలకులు పట్టించుకునే పరిస్థితి లేదు. ఈ తవ్వకాలు ఇలాగే కొనసాగితే ప్రాజెక్టు ఎడమ కాలువ, మెయిన్ కట్ట మట్టి కొట్టుకుపోయే పరిస్థితి ఉందని ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎన్నికల ముందు ప్రస్తుత మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి ఇచ్చిన హామీ నెరవేర్చడంలో విఫలం అయ్యారని ఆయన విమర్శించారు. ప్రాజెక్టు కింద భూములను ఆక్రమించుకునే భూస్వామి పై చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలనిడిమాండ్ చేశారు. శిథిలావస్థలో ఉన్న గుర్ల ప్రాజెక్టు మెయిన్ కట్ట ఎడమ వైపు కొండ వరకు పొడిగించాలని, అదనపు నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని వారు కోరారు. ఇటువంటి ఎటారో సిటి వెంచర్లు యాజమాన్యం ఆగడాలు ఆపాలని, లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని కౌలు రైతులు సంఘ జిల్లా కార్యదర్శి రాకోటి రాములు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల జిల్లా అధ్యక్షుడు తొత్తల పైడిపు నాయుడు, గుర్ల ప్రాజెక్టు పోరాట సమితి నేతలు గండ్రేటి లక్ష్మణరావు, పుర్నానఅప్పలనాయుడు, రెడ్డి రాజప్పలనాయుడు, గండ్రేటి అప్పలనాయుడు, మండల తిరుపతిరావు, బొద్దల జగదీష్, చలు మూరి రామ్మూర్తి,గొర్లె సన్యాసిరావుతదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు జెండాలు అవిష్కరణ - సిఐటియు

కావలి,
అఖిల భారత 18వ మహాసభల సందర్భంగా ఈరోజు కావలి పట్టణంలో ఏరియా ఆసుపత్రి వద్ద సిఐటియు అధ్యక్షుడు పసుపులేటి తిరుపాలు మున్సిపల్ ఆఫీసుఎదురుగా మునిసిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు జలదంకి బాబులు అవిష్కరించారు.ఈ సందర్భంగా సిఐటియు పట్టణ అధ్యక్షుడు పసుపులేటి తిరుపాలు మాట్లాడుతూ అఖిలభారత సెంటర్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ 18వ మహాసభలు ఆంధ్ర రాష్ట్రంలో విశాఖపట్నంలో ఈనెల 31 నుండి జనవరి 4వ తేదీ వరకు జరగబోతున్నాయని ఈ మహాసభలు మన రాష్ట్రంలో మొదటిసారి జరగబోతున్నాయని ఈ సభలకు కార్మికులు ఉద్యోగులు ప్రజలు సహాయ సహకారాలను అందించి జయప్రదం చేయాలని కోరారు. ముఖ్యంగా కేంద్రంలో పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకొచ్చిందని దీని వలన కార్మికులకు ఇతర ఉద్యోగులకు ఇబ్బందులు ఏర్పడతాయని ఈ చట్టాల వలన ప్రశ్నించే హక్కు సమ్మె చేసే హక్కు వేతనాలు పెంచుకునే హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని గతంలో ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మికుల హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ఇది చాలా దుర్మార్గమైన విషయమని ఈ చట్టాల వలన కార్మికుల ఉద్యోగులతో పాటు అన్ని రంగాల ప్రజలు కూడా ఇబ్బందులు పడే పరిస్థితి ఉన్నదని ఈ చట్టాలను తిప్పికొట్టేందుకు కార్మిక హక్కులను సాధించుకునేందుకు ఈ మహాసభలు ఒక దిశ నిర్దేశం చేస్తాయని రాబోవు రోజులలో ఈ మహాసభలు పోరాటాలకు ఒక దిక్సూచిగా నిలుస్తాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై సిఐటియు పోరాడుతుందని అన్ని రంగాల ప్రజలకు అండగా నిలుస్తుందని, ఈ మహాసభలను జయప్రదం చేసేందుకు జనవరి 4వ తేదీన విశాఖపట్టణం నగరంలో జరుగు మహా కార్మిక ప్రదర్శనలో అన్ని రంగాల ప్రజలు ఉద్యోగులు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి పెంచలయ్య, వై కృష్ణమోహన్, ఎం పోలయ్య, ఓ. రమేషు ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు వసుంధర దేవి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎల్ రాజ్యలక్ష్మి, పి అనిత తో పాటు ఆశా వర్కర్స్ మున్సిపల్ వర్కర్స్ సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

# హరిదాసులను ప్రోత్సహించాలి

తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: సంక్రాంతి వచ్చిందంటే హరిదాసు హరినామ స్మరణ చేస్తూ సందడి చేయటం మనం చూస్తేనే ఉంటాం ఎక్కడ హరిదాసు నామ సంకీర్తన చేస్తారు ఆ ప్రాంతం సుఖ సంతోషాలతో పాడిపంటలతో ధన ధాన్యాలతో ఆయురారోగ్యాలతో అభివృద్ధి చెందుతుందని ప్రజల నమ్మకం అందుకే ధనుర్మాసంలో ముఖ్యంగా సంవత్సర కాలంలో ఎప్పుడూ కనిపించని హరి దాసులు ధనుర్మాసం లోనే కనిపిస్తారు. వీరు ధనుర్మాసం నెలరోజులూ వారి భక్తి పాటలతో ప్రతి ఇంటినీ పావనం చేస్తారు. తెల్ల వారి ఆరుగంటలకే స్నానం చేసి కాషాయ వస్త్రాలనుధరించి ముఖానికి నామాలు దిద్దుకుని మెడలో పూల దండలను రుద్రాక్ష మాలలను ధరించి నెత్తిమీద నామాలతో



అలంకరించిన అక్షయ పాత్రను నెత్తిమీద పెట్టుకుని, భుజంమీద తంబురాను మీటుకుంటూ ఒక చేతితో చిడతలతో తాళం వేస్తూ శ్రావ్యంగా పాటలు పాడుతూ గజ్జెలు కట్టిన కాళ్ళతో, పాటకు తగిన నృత్యం చేస్తూ హరిలో రంగ హరి అంటూ బయలు దేరి ప్రతి ఇంటి ముందూ పాట పాడుతూ నృత్యం చేస్తూ వుంటే, ఇంటి ఇల్లాలు గాని, పిల్లలు గాని, ఫల పుష్పాదులతో దోసెడు బియ్యాన్ని తీసుకువస్తే, హరిదాసు వినంమ్రతో మోకాటి మీద కూర్చుని అక్షయ పాత్రలో వేహించు కుంటూ వారిని పుత్ర పౌత్రాభి వృద్ధిగా దీవించి మరో ఇంటికి సాగి పోయి, ఇలా వూరంతా పూర్తి చేస్తారు ఈ ఈ సాంప్రదాయాన్ని రాబోయే తరాలు వారు మర్చిపోకుండా కొనసాగించేందుకు ప్రభుత్వం హరిదాసుల ను ప్రోత్స హించాలని సంక్రాంతి పండుగ సాంప్రదాయాలు మర్చిపోకుండా యువతను తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ప్రస్తుత సమాజంలోని పెద్దలందరూ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు

## ఆన్లైన్ కంప్లైంట్ ద్వారా రికవరీ చేసిన మొబైల్స్ ని బాధితులకు అందజేసిన జీలుగుమిల్లి పోలీసులు

అక్షర విజేత జీలుగుమిల్లి
జీలుగుమిల్లి మండల పరిధి లో గతం లో మొబైల్ ఫోన్స్ పోగొట్టుకున్న ముగ్గురు వ్యక్తుల ఆన్లైన్ కంప్లైంట్స్ పై ఏలూరు జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో పోలవరం డి.ఎస్.పి , జీలుగుమిల్లి సీఐ ఆధ్వర్యం లో జీలుగుమిల్లి ఎస్సై విచారణ జరిపి పోగొట్టుకున్న మూడు మొబైల్ ఫోన్స్ ను రికవరీ చేసి పోగొట్టుకున్న వారి ఇంటివద్దకే వెళ్లి జీలుగుమిల్లి పోలీసు వారు సదరు మొబైల్ ఫోన్స్ ను వారికి అందజేయడం జరిగింది



# జనసంద్రోహంగా జనవాణి

**- ప్రజల అర్జీలకు తక్షణ పరిష్కారానికి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆదేశాలు**

**-జనసంద్రోహంగా జనం వాణి కార్యక్రమం.**

**- ఏజెన్సీ నలుమూలల నుంచి తరలివచ్చి అర్జీలు సమర్పించిన ప్రజలు.**

**- అర్జీలు సత్వర పరిష్కార దిశగా అధికారులకు ఆదేశం**

అక్షర విజేత జీలుగుమిల్లి
ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం బుట్టాయిగూడెం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన "జనవాణి" కార్యక్రమానికి ఏజెన్సీ ప్రాంత నలుమూలల నుంచి ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి తమ సమస్యలపై అర్జీలు సమర్పించారు.



ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించి, వాటిపై వెంటనే చర్యలు తీసుకునేలా అధికారులను అప్రమత్తం చేశారు. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే దిశగా అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.
పెన్షన్లు, గృహ నిర్మాణం, రహదారులు, మౌలిక వసతులు తదితర అంశాలపై ప్రజలు పెద్ద సంఖ్యలో అర్జీలు సమర్పించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ప్రజలు సాదర స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ట్రైగర్ చైర్మన్ బోరగం శ్రీనివాస్,
జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శులు కరాటం సాయి, గడ్డమనగు రవికుమార్,
గ్రీనరీ %s% బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ,జనసేన మండల అధ్యక్షుడు బుచ్చిరాజు,ఐటీడీఏ పీవో రాములు నాయక్,కూటమి నాయకులు మొగపర్తి సోంబాబు,ఐటీ కోఆర్డినేటర్ ఏవి,జీఎస్ఎన్ నాయుడు, సింగంశెట్టి మనోహర్, తీగల గోపాలకృష్ణ, గురజాల వెంకటేశ్వరరావు, ఏడుకొండలు, గుమ్మడి రమేష్, కే.సూరిబాబు, చిరంజీవి, ఉందుర్తి రాజు, కట్టుపల్లి రాజా, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు

## 1.20. కోట్లతో చేపట్టనున్న బస్ స్టేషన్ ఆధునికీకరణ పనులు.

అక్షర విజేత అరకులోయ..
అరకు వ్యాలీ మండల కేంద్రంలో ఉన్న బస్ స్టేషన్ ను మంగళవారం అరకు టిడిపి ఇన్చార్జి ఏపీ ఆర్టీసీ విజయనగరం రీజినల్ చైర్మన్ సియ్యరి దొన్ను దొర. ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాధవి లత పరిశీలించారు రూ. 1.20 కోట్లతో చేపట్టనున్న ఆధునీకీకరణ పనులకు సంబంధించి ఏర్పాట్లపై అక్కడ ఉన్న ఆర్టీసీ అధికారులను సిబ్బందితో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏయే ప్రాంతాలలో ఆధునికీకరణ పనులుచేపట్టబోతున్నారు....ఏయే మార్పులు తీసుకురాబోతున్నారన్న విషయంపై ఇరువురు ఆరా తీసారు. బస్ స్టేషన్ లో రూ.1. 20 కోట్లతో ఏర్పాటు చేయనున్న కమర్షియల్ కాంప్లెక్స్, పార్కు, ఆధునిక హంగులపై ఈ సందర్భంగా మాధవి లత , దొన్ను దొర



ఇతర అధికారులతో కలిసి చర్చించారు. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని ఈ సందర్భంగా వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బోరిబోరి లక్ష్మీ, మాజీ మండల అధ్యక్షులు శెట్టి బాబురావు, డుంబ్రిగూడ మండల అధ్యక్షులు కిల్లో ఆనందరావు, చైర్మన్ పెట్టేలి రాము, డైరెక్టర్ సోనాయి గంగా, మాజీ సర్పంచ్ వెంకట రావు, టిడిపి సీనియర్ నాయకులు కిల్లో శ్యామ్, మాజీ సూపర్ ఎంపీటీసీ వంతల వెంకటరావు, అరకు వ్యాలీ మండలం మహిళా అధ్యక్షులు జ్యోతి, అరకు వ్యాలీ నియోజకవర్గ అధ్యక్షులు పెట్టేలి బాలుదొర, ప్రధాన కార్యదర్శి కిల్లో సిద్దేశ్వర రావు భీమరాజు, తదితరులు పాల్గొన్నారు.



# మంత్రాలయం లో ఐదవ రోజు కొనసాగుతున్న దీక్షకు భారీ గా మద్దతు

అక్షర విజేత మంత్రాలయం
ఆదోని జేఏసీ మంత్రాలయం కన్వీనర్ మరియు బిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రామతీర్థం అంమ్రేష్ ఆధ్వర్యంలో మంత్రాలయంలో ఐదవ రోజు దీక్షకు బహుజన సమైక్య సమితి నాయకులు మద్దతుగా కూర్చున్నారు, ఈ సందర్భంగా అమ్రేష్ మాట్లాడుతూ మంత్రాలయంలో పార్టీ అధినేతలు ప్రజా సేవకులు అన్న విషయం మర్చిపోకూడదని గుర్తు చేశారు, ప్రజలు చేత ప్రజల కొరకు ఎన్నుకోబడ్డ మీరు ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లాలని అన్నారు, మంత్రాలయం తాలూకా ప్రజలకు పరిపాలన సౌలభ్యం దగ్గరలో ఉండాలంటే విద్యా, వైద్యం అందాలంటే ఆర్డీఎస్, గుండ్రేవుల నిర్మాణం జరగాలంటే, ఉరుకుంద క్షేత్రానికి మెరుగైన రోడ్డు రావాలంటే అది జిల్లాతోనే సాధ్యమని తెలియజేశారు. దీక్షకు మద్దతుగా బిఎస్ఎస్ నాయకులు బాలస్వామి, సంసోను, ఆనందు, ప్రసాద్, సుందర్ రాజు, సాల్మన్, దేవరాజు, లక్ష్మన్న, దేవదాసు, దేవా, యేసన్న, విజయుడు, చిన్న బాలస్వామి, లక్ష్మన్న. వీరికి సంఘీభావంగా శారద స్కూల్ హెచ్ యమ్ నూర్ భాషా, మంత్రాలయం దళిత నాయకులు సుందర్రాజు, కయ్యును, రాజు, సుగురు దళిత నాయకులు దావీదు, కాలేబు ఆదోని జిల్లా సాధన విద్యార్థి జేఏసీ నాగరాజు సలహాదారులు, రమేష్ కన్వీనర్, దస్తగిరి కో కన్వీనర్, తిరుమలేష్ కో కన్వీనర్, ఉదయ్ సోషల్ మీడియా కన్వీనర్, మంత్రాలయం ఏఐఎస్ఎఫ్ థామస్, బూదూరు సుబ్బారెడ్డి, స్వామినాథం, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ ఆదోని డివిజన్ అధ్యక్షుడు చార్లెస్, బి ఎస్ ఎస్ జిల్లా కన్వీనర్ ప్రసన్న కుమార్, బూదూరు వైసిపి నాయకులు కయ్యోను, మాల మహానాడు ఉసేని, వివిధ గ్రామస్తులు చిన్న స్వామి దాసు, దేవా, సుధ, సామేలు, దావీదు, ప్రభుదాస్,రత్నమయ్య, జాన్ లు మద్దతు తెలిపారు.

# జంబోరి విజయం-రాష్ట్రానికి గర్వకారణం

**జాతీయస్థాయిలో ఏపీకి మూడవ స్థానం**
**13 విభాగాల్లో అవార్డుల పంట**
**మంత్రి డోని మర్యాదపూర్వకంగా కలిసిన విద్యార్థులు**
**విద్యార్థులకు మంత్రి అభినందనలు**

తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: గురుకులం విద్యార్థులు లక్నోలోని జంబొరిలో సాధించిన విజయం రాష్ట్రానికి గర్వకారణం అని సామాజిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి అన్నారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల విద్యాలయాల సంస్థ సెక్రటరీ ప్రసన్న వెంకటేష్ ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం మండలం పెద్ద తాడేపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ బి. రాజారావు స్కౌట్ అండ్ గైడ్ విద్యార్థులు మంత్రి డోలా ను సచివాలయంలోని ఆయన కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడలు సాంస్కృతిక స్కౌట్ అండ్ గైడ్స్ లాంటి వాటిలో రాణిస్తే ఉన్నత విద్య ఉద్యోగ అవకాశాలు సులభంగా లభిస్తాయి అన్నారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన జంబొరిలో దేశవ్యాప్తంగా 20వేల మంది విద్యార్థులు స్కౌట్ అండ్ గైడ్ లో పాల్గొన్నారన్నారు. రాష్ట్రం నుంచి సుమారు 450 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు.

పశ్చిమగోదావరి జిల్లా నుంచి పెద తాడేపల్లి లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల చెందిన 56 మంది విద్యార్థులు పాల్గొని 9 విభాగాల్లో అవార్డులు సాధించారన్నారు, గురుకుల పాఠశాల సాధించిన విజయంతో జాతీయస్థాయిలో రాష్ట్రానికి మూడవ స్థానం లభించింది అన్నారు. కృషి పట్టుదలతో విద్యార్థులు సాధించిన అవార్డులు రాష్ట్రానికి గర్వకారణం అన్నారు. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొని విజయం సాధించాలని ఆకాంక్షించారు ఎంచుకున్న రంగంలో విజయం సాధించేందుకు కృషి పట్టుదలతో ముందుకు సాగాలన్నారు ప్రభుత్వం అందిస్తున్న విద్యా వనరులను సద్విని చేసుకుని నైపుణ్య



అభివృద్ధిని పెంపొందించుకోవాలన్నారు విద్యార్థుల జంబోరి విజయంలో కీలక పాత్ర పోషించిన ప్రిన్సిపల్ రాజారావును,ఉపాధ్యాయులను మంత్రి డోల అభినందించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల విద్యాలయాల సంస్థ అదనపు కార్యదర్శి సునీల్ రాజ్ కుమార్, జాయింట్ కార్యదర్శి రూపావతి, స్కౌట్ అండ్ గైడ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇటు భక్తి -అటు రక్తి
# జనాలకు విరక్తి

## -ఇదీ కొత్తపాలెం పరిస్థితి

అక్షర విజేత గోపాలపట్నం::ఈ రోజు డబ్బె ప్రధానం ఎలాంటి వారికైనా ప్రక్కన ఉన్నవాడు ఎలాపోతె నాకేంటి,నా బొక్కసం నిండిదా లేదా,నా ఖజానా దండిగా నిండిందా లేదా అన్నదే ప్రధానం గా జనం ప్రవర్తిస్తున్నారు,ముఖ్యంగా పాలకులు కూడా అలాగే తయారయ్యారు,ఎన్నికల సమయంలో నేను మీకు దాసుడిని అన్న నాయకుడు గెలిచిన అనంతరం దండాకోర్ లాగా ప్రజల నెత్తిన కూర్చుని తాను గీసిందే లక్ష్మణరేఖ,తాను చెప్పిందె వేదం అంటాడు,ప్రస్తుతం 89 వ వార్డు కొత్త పాలెం పరిస్తితి అలానె ఉంది, గత ప్రభుత్వ హాయంలొ కొత్త పాలెం శివారు ప్రాంతంలో వైన్ షాప్ ఏర్పాటు కై ప్రయత్నించగా ఆ పరిసర ప్రాంతాల ప్రజలు అడ్డుకోవడంతొ అప్రయత్నం మానుకున్నారు,ఆ సమయంలో ప్రతిపక్షం లొ ఉన్న ఈ ప్రాంత ఎమ్మెల్యే కూడా ఈ ప్రాంతంలో వైన్ షాప్ పెట్టడం సమంజసం కాదు అంటూ దీనిని ఈ ప్రాంతంలో పెట్టకుండా నావంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు, మొత్తంమీద ఎమ్మెల్యే చొరవతొనొ మరె కారణం చేతనొ అక్కడ వైను షాపును పెట్టె ప్రయత్నంకు అడ్డుకట్ట పడింది,ఎమ్మెల్యే చొరవతొనె వైన్ షాప్ ఆ ప్రాంతానికి రాలేదని ఆప్రాంత వాసులు ఆనందం వ్యక్తం చేసారు, ప్రస్తుతం లోకి వస్తె అదే ప్రజలు గత సంవత్సరం నుండీ కూడా చాలా ఇబ్బందులు పడుతూ అసౌకర్యానికి గురౌతున్నారు, విషయంలోకి వెలితె గత సంవత్సరం కొత్తగా వైన్ సాపుల ఏర్పాటు చేసెటపుడు కొత్త పాలెం లొ రెండు వర్గాలు ఎదురెదురుగా షాపులను ఏర్పాటు



చేయగా,ఒక వర్గం వారి ఆధిపత్యం తొ రెండొ వర్గంవారి దుకాణం సర్దేసుకునేలా చేసారు,అయితే ఇదె వైన్ షాప్ ను నేడు పాతషాపు నుండి దగ్గర లొ గల శివాలయం ఎదురుగా గల షాపులోకి తరలించారు,ఇపుడు సమస్య ఏంటంటె పెనంలోంచి పొయ్యిలో పడ్డట్టు అయిందని రోడ్డుపై పోయె పాదచారులు,వాహనచోదకులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు, నిన్నటిదాకా వైన్ షాప్ ఉన్న బిల్డింగ్ కు ఎదురుగా విశాలమైన రహదారి ఉండటంతో జనం అసహనానికి గురైనా పట్టించుకునెవారు కాదు,ప్రస్తుతం ఈ షాపు గుడికి అవతల ఉండటంతొ గుడికి వచ్చే భక్తులు కూడా అసహనానికి గురవుతారు,అంతె కాకుండా రహదారి చిన్నది కావడంతొ వాహనాలు రాకపోకలకు కూడా అంతరాయం కలుగుతుంది,ఇలాంటి పరిస్థితుల్లో ఇటు జనాలకూ, అటు ట్రాఫిక్ అంతరాయం వల్ల ట్రాఫిక్ పోలీసులకు,శాంతి భద్రతలు కు అతరాయం వల్ల లా %డ% అర్డర్ పోలీసులకు తలనొప్పిగా మారె అవకాశం మెండుగా గా ఉంటుంది,ఇన్ని అవాంతరాల నడుమ ఆ వైన్ షాపు నిర్వహణ అవసరమా అంటూ ఈ పరిసర ప్రాంత ప్రజలు అధికారులను,నాయకులను ప్రశ్నిస్తున్నారు,అటు భక్తి ఇటు ముక్తి ుజనాలకు విరక్తి కలిగించె ఇటువంటి మద్యం దుకాణాలు ఎక్సజ్ పాలసి ప్రకారం గుడికి బడికీ దూరంగా ఉండాలంటారు,మరి అలాంటిది ఈ షాపు విషయంలో ఎందుకు నిమ్మకు నీరేత్తినట్లు ప్రవర్తిస్తున్నారన్నది కోట్ల డాలర్ల ప్రశ్నగా మిగిలిపోయింది,దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధినంలొ ఉంటెనె దేవాలయమా లేకుంటె కాదా? ఎక్సైజ్ శాఖ వాల్లు గాని, పోలీస్ శాఖ వాల్లు గాని పట్టించుకోరా? అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు,ఇప్పటికైనా ఈ మద్యం దుకాణాన్ని దూరంగా తరలించి ఈ ప్రాంత ప్రజల వెతలను తీర్చాలని పరిసర ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

# వే మేకర్స్ ఫౌండేషన్ సహకారంతో119మందిగిరిజన పిల్లలకు నోటు పుస్తకాలు స్టేషనరీ కిట్టులు, వితంతు మహిళలకు చీరలు పంపిణీ..



అక్షర విజేత అరకులోయ..
అల్లూరి సీతారామరాజు జిల్లా అరకువేలి మండలం గన్నెల పంచాయతీ గన్నెల గ్రామంలో మంగళవారము ప్రభుత్వ ఎలిమెంటరీ పాఠశాలలో 1వ తరగతి నుండి 5వ తరగతి చదువుతున్న గిరిజన పిల్లలకు వే మేకర్స్.ఫౌండేషన్ చైర్మన్ యేసుదాసు, హైదరాబాద్ వారి బృందం సహకారంతో తడబారికి అప్పలస్వామి. శామ్యూల్. ఆధ్వర్యంలో. గన్నెల గ్రామంలో వితంతు మహిళలకు చీరలు పంపిణీ చేశారు అనంతరం ప్రభుత్వ అనంతరంఎలిమెంటరీ పాఠశాలలో నూట 119 మంది గిరిజన పిల్లలకు . నోట్ పుస్తకాలు స్టేషనరీ కిట్టులు అందజేస్తారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డుంబ్రిగూడ మండలాల్లో మారుమూల గ్రామాల మహిళలకు చీరలు పిల్లలకు నోటుపుస్తకాలు స్టేషనరీ కిట్టులు పంపిణీ చేసామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పిల్లల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తపరచారు..

# ఆదోని జిల్లా సాధనకై ప్రతి ఒక్కరు ఉద్యమించాలి

**జిల్లా సాధనకై సంఘీభావం తెలిపిన బిజెపి అధినేత గురరాజ్ దేశాయ్. రాజీవ్ రెడ్డి రుద్ర గౌడ్**
**కూటమి నాయకుల కుమ్ములాటలో ప్రజలను తప్పు దోవ పట్టించవద్దు అంటున్న జేపీసీ**




అక్షర విజేత ఎమ్మిగనూరు
ఎమ్మిగనూరులోనే వైఎస్ఆర్ సర్కిల్లో ఆదోని జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ఏడవ రోజుకు చేరాయి ఈరోజు దీక్షకు మద్దతుగా ఎం పి జె నాయకులు ఖాదిర్ ఇస్మాయిల్ షాషావలి చాందన్న వసుంధర పరశురాం మహేష్ బాబా అబ్దుల్ రహీం అజీమ్ దీక్షకు కూర్చోవడం జరిగింది ఈ దీక్షకు మద్దతుగా వీరశైవ లింగాయత్ మాజె కార్పొరేషన్ చైర్మన్ రుద్ర గౌడ్ అలాగే వైసిపి పార్టీ సమన్వయకర్త రాజీవ్ రెడ్డి అలాగే బిజెపి నాయకులు నందవరం గురురాజా స్వామి సంపూర్ణ మద్దతు తెలిపి ఆదోని జిల్లా అయితే ప్రతి ఒక్కరికి విద్యా వైద్యం వ్యవసాయం మరింత అందుబాటులో వస్తుందని అన్నారు ఆదోని పట్టణం అన్ని నియోజకవర్గాలకు మధ్యలో ఉందని ఎవరు పడితే వారు మా నియోజకవర్గం జిల్లా కావాలి అంటే ఎలా అని వారు ప్రశ్నించారు కూటమి ప్రభుత్వంలో నాయకులు ముందుగా ఒక్క వాటిపై రావాలని వారు బిజెపి నాయకులు ఒకలా టిడిపి పార్టీ నాయకులు ఒకలా జనసేన పార్టీ నాయకులు ఒకలా మాట్లాడి పశ్చిమ ప్రాంత ఐదు నియోజకవర్గాల ప్రజలను గందరగోళానికి గురి చెయ్యొద్దండని అని అన్నారు ఇది కేవలం ప్రజా ఉద్యమాన్ని ప్రజలను తప్పుదోవ పట్టించడమే అని వారు అన్నారు ఇకనైనా కూటమి ప్రభుత్వం స్పందించి ఆదోని జిల్లాను ఏర్పాటు చేయకపోతే వైయస్ వైయస్సార్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ మోహన్ రెడ్డితో మాట్లాడి తాము ఆదోని జిల్లాగా ఏర్పాటు చేస్తామని వైసిపి సమన్వయకర్త రాజీవ్ రెడ్డి ఉద్ఘటించారు ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు గణేష్ ఉదయ్ శేఖర్ కృష్ణ అఫ్రిది కాజా రఘు భతకన్నా,బలరాం, బాబులల్,స్వామి దాసు, నగేష్, నల్లన్న, రఫీ,వారి వారి అనుచర వర్గం పాల్గొన్నారు



# 7వ సారి మంత్రాలయం టిడిపి కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ ఎన్ రాఘవేందర్ రెడ్డి





అక్షర విజేత మంత్రాలయం
మాన్య శ్రీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మంత్రాలయం టిడిపి ఇన్చార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి సమక్షంలో 7వ సారి ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కుల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.
ఈ కార్యక్రమంలో
కొసిగి - 6 చెక్కులు (?1,49,123)
కౌతాళం - 7 చెక్కులు (?3,15,985)
మంత్రాలయం - 6 చెక్కులు (?2,34,328)
పెద్దకడబూరు - 5 చెక్కులు (?1,36,874)
మొత్తంగా నాలుగు మండలాలకు చెందిన 24 మంది లబ్ధిదారులకు ?8,36,310 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.
ఈ సందర్భంగా ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్రజల కష్టాల్లో అండగా నిలవడమే టిడిపి లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలకి చెందిన ముఖ్య నాయకులు మంత్రాలయం గోపాల్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి చావిడి వెంకటేష్, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, సుగురు భాస్కర్ రెడ్డి.
కోసిగి ముత్తురెడ్డి, మండల అధ్యక్షులు రామిరెడ్డి,మార్కెట్ యార్డ్ చైర్మన్ నర్సిరెడ్డి,తోవి రామకృష్ణ, వక్రాణి వెంకటేష్.
కౌతాళంసతీష్ నాయుడు
పెద్దకడబూరు ఆంజి, కందనాటి నర్సప్ప, మురళి, మల్లికార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# పేదల ఆరోగ్యం భద్రతకు కూటమి ప్రభుత్వం భరోసా

**- 57 మందికి 35 లక్షలు రూపాయల సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ- 18 నెలల కాలంలో 920 మందికి 7.32 కోట్ల రూపాయలు విడుదల**

**- ఇంత పెద్ద మొత్తంలో సీఎంఆర్ ఎఫ్ నిధులు విడుదల చేస్తున్న ముఖ్యమంత్రికి ధన్యవాదములు - ఎమ్మెల్యే ఇంటూరి**

కందుకూరు
పేదల ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు.కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేనప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్య విషయంలో ఎంత మొత్తంలోనైనా నిధులు ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు.. ఎవరైనా అనారోగ్యంతో బాధపడుతూ ఆరోగ్య శ్రీ పరిధిలోకి రాని చికిత్సలు చేయించుకున్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిధులు మంజూరు చేస్తూ వారి కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.
తాజాగా 57 మంది లబ్ధిదారులకు 35 లక్షల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పార్టీ నాయకులతో కలిసి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు లబ్ధిదారులకు అందజేశారు.
కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలల్లోనే కందుకూరు



నియోజకవర్గంలో 920 మంది లబ్ధిదారులకు 7.32 కోట్ల రూపాయల విలువైన చెక్కులను పంపిణీ చేశామని, పేదల ఆరోగ్యం కొరకు ఇంత పెద్ద మొత్తంలో నిధులు విడుదల చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కందుకూరు నియోజకవర్గం ప్రజలు తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఎమ్మెల్యే తెలియజేశారు.. కందుకూరు పట్టణంలో 13 మంది లబ్ధిదారులకు 10.02 లక్షలు ,
గుడ్లూరు మండలంలో 9 మంది లబ్ధిదారులకు 9.64 లక్షలు ,
వలేటివారిపాలెం మండలంలో 13 మంది లబ్ధిదారులకు 4.99 లక్షలు,



లింగసముద్రం మండలంలో 11 మంది లబ్ధిదారులకు 4.17 లక్షలు,
ఉలవపాడు మండలంలో 4 మంది లబ్ధిదారులకు 3.25 లక్షలు,
కందుకూరు మండలంలో 7మంది లబ్ధిదారులకు 2.99 లక్షలు,
మొత్తం 57 మంది లబ్ధిదారులకు 35 లక్షల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ ఇంత మొత్తంలో గతంలో ఎన్నడూ ఏ ప్రభుత్వంలో కూడా పేదల ఆరోగ్యం కోసం ఖర్చు పెట్టలేదని, ఇంత పెద్ద మొత్తంలో పేదల ఆరోగ్యం కొరకు ఖర్చు పెడుతున్న ముఖ్యమంత్రి



నారా చంద్రబాబు నాయుడుకి, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, లింగసముద్రం మండల అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, బెజవాడ ప్రసాద్, ఇతర నేతలు పాల్గొన్నారు..

## ఉపాధ్యాయుల ఆటల పోటీలను తిలకించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు







కందుకూరు,
కందుకూరులోని టిఆర్ఆర్ కాలేజీ గ్రౌండ్స్ లో డివిజన్ స్థాయి ప్రభుత్వ ఉపాధ్యాయుల ఆటల పోటీలు జరుగుతుండగా, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం అక్కడికి వెళ్లి కార్యక్రమంలో పాల్గొన్నారు. పోటీలను వీక్షించడమే కాకుండా, కాసేపు బ్యాట్ పట్టి సరదాగా క్రికెట్ ఆడారు. అంతకుముందు ఉపాధ్యాయులందరినీ పేరుపేరునా పలకరిస్తూ ఆత్మీయంగా మాట్లాడారు. పిల్లలకు పాఠాలు చెబుతూ, నిత్యం బిజీగా ఉండే ఉపాధ్యాయులు మానసిక ఉల్లాసం కోసం అప్పుడప్పుడు ఆటల పోటీలు జరుపుకోవటం సంతోషమని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అన్నారు. ఉపాధ్యాయులంతా కలిసి మెలిసి తరచుగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ పి.పి నరసింహారావు, ఎంఈఓ లు కే.సుబ్బారెడ్డి, ఎమ్.ఎన్.కే శర్మ, పి.వి రమణయ్య, రత్నం, మల్లికార్జున, మాల్యాద్రి శివకుమార్, విశ్రాంతి వ్యాయామధికారి టి.సుబ్బారావు, కందుకూరు బాయ్స్ హై స్కూల్ వ్యాయామ అధికారి సుబ్రమణ్యం ఇతర వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## భూ సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యం:

## - సబ్ కలెక్టర్ హిమవంశీ





గుడ్లూరు
మండలంలోని చెమిడితపాడు సచివాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం 'వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్స్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సబ్ కలెక్టర్ హిమవంశి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామానికి పలు మార్లు వచ్చి ప్రజల సమస్యలను గుర్తించి పూర్తిస్థాయిలో పరిష్కరించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు.గ్రామస్థుల నుంచి వచ్చిన అర్జీలను నమోదు చేసి, సాధ్యమైన సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని, డాక్యుమెంట్లు లేని కేసుల్లో అవసరమైన సర్టిఫికెట్ల కోసం దరఖాస్తులు చేయించి తిరిగి వచ్చి పరిష్కారం చూపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణజీపురం గ్రామం నుంచి మొత్తం 38 అర్జీలు అందాయని, వాటిలో భూసంబంధిత సమస్యలతో పాటు ఇతర సమస్యలు కూడా ఉన్నాయని సబ్ కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బాలకిషోర్,ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఆర్ ఐ అశోక్, విఆర్ఓలు ప్రసాద్, చలమారెడ్డి రెవెన్యూ సిబ్బంది ఇంద్ర, సర్పంచులు హైమావతి, అనిత, టిడిపి నాయకులు కాకు నాగేశ్వరరావు, చిత్తారి వెంకటేశ్వర్లు మల్లికార్జున, కారసాల శ్రీనివాసులు, రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు కారసాల బ్రహ్మానాయుడు, చిత్తారి శ్రీనివాసులు, ఏపీఎం చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.





## నూరు శాతం ఫలితాలు సాధించాలి

**-జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు కత్తి అనోజిరావు.**

కంభం, డిశంబర్ 16
ప్రకాశం జిల్లా కంభం అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల ను జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు కత్తి అనోజిరావు తనిఖీ చేశారు , తనిఖీ లో భాగంగా విద్యార్థుల హాజరు, మెనూ వివరాలు, ఎంతమంది విద్యార్థులు భోజన పథకాన్ని వినియోగించుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. సరుకు నిల్వ వివరాలు పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. త్రాగు నీటి సౌకర్యాలను, వంటశాలలో వంటకాల తయారీ ని పరిశీలించారు. విద్యార్థులతో సంభాషించి మెనూ అమలు, వంటకాల రుచి, సిబ్బంది తీరు మధ్యాహ్న భోజన పథకం ఏ విధంగా అమలు చేసే విషయంలో ఇబ్బందులు ఉన్నాయా వంటి తదితర విషయాలపై ఆరా తీశారు. మధ్యాహ్నం భోజన పథకం సక్రమంగా అమలవుతున్న కారణంగా పిల్లలు సంతృప్తిగా ఉన్నారని, నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలనీ ఈ సందర్భంగా కత్తి అనోజిరావు తెలియజేశారు. పాటశాల పరిదిలో జరుగుతున్న వాలిబాల్ కోర్టు నిర్మాన%శీ% పరిశీలించి పాటశాల ప్రాంగణం మొత్తం తనిఖీ చేసిన అనంతరం పరిశుభ్రత ,విద్యార్థులు క్రమ శిక్షణ తో , నిబద్ధత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ , ఎన్ జీ ఓ దున్న యోబు పాటశాల సిబ్బంది పాల్గొనారు.

## భూ సమస్యలను తక్షణం పరిష్కరించండి



వలేటివారిపాలెం మండలం ప్రజల నుంచి సేకరించే భూ సమస్యలను పరిశీలించి తక్షణం పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని సబ్ కలెక్టర్ హేమ వంశీ అన్నారు. ఒక గ్రామం ఒక నెల నాలుగు సందర్శనల కార్యక్రమంలో భాగంగా సింగమనేని పల్లె లో జరిగిన గ్రామ సభకు సబ్ కలెక్టరు హాజరైనారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి అనంతరం వాటిని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో 13 మంది రైతులు తమ భూ సమస్యలపై అర్జీలను అందజేశారు కార్యక్రమంలో తాసిల్దార్ నయీం అహ్మద్, ఎంపీడీవో వై శంకర్రావు ఆర్ఐ ప్రసాదు, గ్రామ టీడీపీ నాయకులు అత్తోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు




## రక్తదానం చేసిన శ్రీరాం నగర్ కాలనీ యువకుడు గెంటెనపల్లి ప్రసాద్



కందుకూరు,
తిరుపతిలోని కిమ్స్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న ఒక పేషెంట్ కి అత్యవసరంగా రక్తం అవసరం అని విషయం తెలుసుకున్న బ్లడ్ డోనర్స్ గ్రూప్ సభ్యుడు కందుకూరు పట్టణం శ్రీరాంనగర్ కాలనీకి చెందిన గెంటెనపల్లి ప్రసాద్ గారు వెంటనే స్పందించి తన ఏబి పాజిటివ్ రక్తమును దానం చేశారు. రక్తదానం చేసిన గెంటెనపల్లి ప్రసాద్ కి పేషెంట్ తరపు బంధువులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా కందుకూర్ రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ చైర్మన్ చెన్నా వెంకట రామాంజనేయులు గారు మాట్లాడుతూ గెంటెనపల్లి ప్రసాద్ గారు కందుకూరులో ఎక్కడ బ్లడ్ డొనేషన్ క్యాంపులు జరిగినా తాను పాల్గొనడమే కాకుండా తన కూతురు కొడుకుని కూడా సదరు క్యాంపులకు తీసుకొని వచ్చి అక్కడ అన్ని పనులు చూసుకుంటూ తన పిల్లలు అయిన తన తర్వాత జనరేషన్ కి కూడా రక్తదానంపై అవగాహన,ఆసక్తి కల్పిస్తున్నారనీ, అలాగే ప్రతి మూడు నెలలకు ఒకసారి తాను రక్తదానం చేస్తూ ఎంతోమంది ప్రాణాలు కాపాడుతున్నారని ప్రశంసించారు. కందుకూరులో రోజురోజుకీ రక్తదాతలు పెరగడం ఆనందదాయకం అని ఇంకా ఆరోగ్యవంతమైన యువత అందరూ రక్తదానానికి ముందుకు రావాలని ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారుడు



కందుకూరు,
మండలంలోని మాచవరం గ్రామానికి చెందిన తాటితోటి రామమ్మకి లక్షా15 వేల రూపాయల చెక్కును ఆమె భర్త మాలకొండయ్య కు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఇవ్వడం జరిగినది.దీంతో మాలకొండయ్య కుటుంబ సభ్యులు చాలా సంతోషంగా సీఎం చంద్రబాబు నాయుడుకి, ఎమ్మెల్యే నాగేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలపడం జరిగినది.ఈ కార్యక్రమంలో మాచవరం టిడిపి నాయకులు సూరం చిరంజీవి రెడ్డి ఇనకొల్లు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో వీరభద్రా చారి



కంభం, డిశంబర్ 16( ) కంభం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను కంభం మండల ఎంపీడీవో వీరభద్రాచారి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు తనిఖీల్లో భాగంగా విద్యార్థుల భోజన మెనూ వివరాలు, ఎంతమంది విద్యార్థులు భోజన పథకాన్ని వినియోగించుకుంటున్నారో అడిగి తెలుసుకొని, మధ్యాహ్నం భోజనం పథకం సదుపాయాలను పరిశీలించి బాలికలతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. అనంతరం పాఠశాలలోని అన్ని విభాగాలను పరిశీలించి ఉపాధ్యాయులకు సూచనలు సలహాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంభం సర్పంచ్ పల్నాటి బోడేయ్య, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుత్తుల మురళీధర్‌కు ఘన నివాళులు.



కడియం
వైస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజమండ్రి సీటీ 50 వ డివిజన్ కార్పొరేటర్ గా, కార్పొరేషన్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా, ప్రస్తుతం పార్టీ రాష్ట్ర బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి గా పార్టీ ఆవిర్భావం నుంచి అనేక సేవలు అందించిన మంచి మనసు ఉన్న వ్యక్తి అని
ఆయన మన మధ్య లేకపోవడం పార్టీ కి తీరని లోటు అని గిరజాల బాబు అన్నారు. కడియం పార్టీ కార్యాలయం నందు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు, పార్టీ నేతలు కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు, పాల్గొని మురళిగారికి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారువారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమం లో దాసరి నాగేంద్ర, బండారు శ్రీనివాస్, గుత్తుల రమేష్, కడియం గణేష్, పూడీ వీరబ్రహ్మం,చెల్లుబొయిన దుర్గా ప్రసాద్,ఎ. స్ వీరనాగు, చిలుకూరు రామకృష్ణ, కొసూరిసూరిబాబు, దామిశెట్టి అశోక్,బత్తిన శ్రీధర్,శిరిగినీడి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు